# అపాత్రదానం

సి. రాజ్యలక్ష్మి

చెల్లెలు రమ కాలేజీ నుంచి వచ్చేసరికి రాత్రి ఎనిమిదైంది.

రమని చూడగానే అరికాలిమంట నెత్తికెక్కింది అక్కలతకి.

జీన్స్‌ప్యాంటు, టీషర్టు, పోనీ టెయిల్, పెదాలకి లిప్‌స్టిక్, కాళ్ళకి హైహీల్స్ చేతిలో హ్యాండ్ బ్యాగ్- మోడ్రన్ గర్ల్‌లా ఉంది రమ.

అక్క మొహం చూడగానే భయపడింది రమ ''ఏదో జరిగింది?'' అనే అనుమానం వచ్చింది.

''ఎక్కడికి వెళ్ళావే? ఇపుడు టైము ఎంత అయిందో తెల్సా?''

రమ వద్ద నుంచి జవాబు లేదు.

''చెప్పవే? ఎవడు వీడు?'' అప్పటిదాకా చేతులు కట్టుకుని నిల్చున్న లత, దాచి ఉంచిన ఫోటో తీసి చెల్లెలికి చూపించింది.

రమ తలదించుకుంది.

''నీవు వెళ్ళి వస్తున్నది వీడి దగ్గరకే కదూ. లవ్ లెటర్ కూడా నీ నోట్‌బుక్‌లో దొరికింది.''

రమ విసురుగా తలెత్తింది.

''అవును నేను రమేష్‌ని ప్రేమిస్తున్నాను. అతన్నే పెళ్ళాడ్తాను'' అనేసింది ధైర్యంగా.

చెల్లెలి చెంపలు వాయించాలన్నంత కోపం వచ్చింది లతకి. కానీ తమాయించుకుంది. చెల్లెల్ని తన ప్రక్కనే మంచం మీద కూచోబెట్టుకుంది.

చెల్లెలి గడ్డం పట్టుకుని నిదానంగా అంది. ''నేనెందుకు చెప్తున్నానో అర్థం చేసికో! నేను చెప్పేది విని. ఆ తర్వాత నీ ఇష్టం.''

రమ విసుగ్గా ముఖం చిట్లించింది.

''రమా! నా బంగారు తల్లివి కదూ! ఎన్నిసార్లు చెప్పినా నీ పద్ధతి మార్చుకోవడం లేదు నీవు. ఇంటి దగ్గర పొలాల మీద అప్పులున్నాయి. నాన్నగారు అతి కష్టం మీద నిన్ను మా దగ్గర ఉంచి చదివిస్తున్నారు. వేళకి అన్నీ అమరుస్తు, ప్రైవేట్లు పెట్టి, ఫీజులు కట్టి నిన్ను చదివిస్తున్నారు. నాకు చిన్నప్పుడు అనుకున్న సంబంధం కాబట్టి బావ నన్ను చేసికొన్నాడు. పెళ్ళి తర్వాత నేను చదివాను.

నీవు కూడా డిగ్రీ పూర్తి చేసి, నీ కాళ్ళమీద నీవు నిలబడ్తే, ఏదో ఒక మంచి సంబంధం చూసి నిన్ను పంపిస్తే నీ జీవితం ఒక గాడిన పడ్తుంది. నీవిలా ప్రేమా, పెళ్ళీ అంటూ వెర్రి వేషాలు వేస్తే నీ పరువూ, నాన్న పరువూ వీధిన పడ్తాయి. గుర్తుపెట్టుకో. అక్కయ్యని కాబట్టి ఇంతకా చెప్తున్నాను. ఆలోచించుకో.''

రమ చివాలున లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది.



లత అప్పట్నించి వెయ్యి కళ్ళతో లతను కాపలాకాసింది. వారం తర్వాత రమేష్ వద్ద నుంచి మళ్ళీ లవ్ లెటర్ వచ్చింది. చింపి పారేసింది. రమేష్ అడ్రసు కనుక్కొని, అతని వద్దకి వెళ్ళి తిట్టి వచ్చింది. పరీక్షలు కాగానే, తల్లిని పిలిపించి, ఊరికి పంపేసింది.

రమ తల్లి లతకి సవితి తల్లి. లతంటే పడదు. తన కూతురు ఏ సిన్మా ఏక్టరో అనుకుంటుంది ఆమె.

రమేష్ సంగతి విన్న తర్వాత కూతుర్ని వెనేకసుకుని లతనే తిట్టింది ఆ మహాతల్లి.

''నా పిల్ల అందగత్తె కాబట్టి రమేష్ దాని వెంట పడ్డాడు. కారూ, డబ్బూ ఉన్నవాడు దీనికి మొగుడయితే నీకు కడుపుమంట. వాడూ, రమా ప్రేమించుకున్నారు. రేపో మాపో పెళ్ళి చేస్తాను కూడా! తెల్సిందా! నీ హద్దుల్లో నీవు పడుండు'' అంటూ చీవాట్లు వేసింది.

ఆ రాత్రి శేఖర్ ఒడిలో తలదాచుకుని ఏడ్చింది లత. నా చెల్లెలి మంచి కోరి నేను చెప్తుంటే ఎవరూ వినిపించుకోరేం? రమేష్

వ్యసనపరుడు. రమకి తెలియదు. పెళ్ళికి ముందే అది కాలు జారితే దాని గతి ఏం కావాలి?

శేఖర్ మౌనం వహించాడు.

★ ★ ★

నెల రోజుల తర్వాత...

లత తమ్ముడు శ్రీనివాస్ హఠాత్తుగా వచ్చాడు. ''అక్కా! అర్జంటుగా వెయ్యి రూపాయలు కావాలి?''

''దేనికి రా?'' ఆశ్చర్యపోయింది లత.

శ్రీనివాస్ అదే ఊళ్ళో హాస్టల్‌లో డిగ్రీ చదువు ఆరేళ్ళ నుంచి చదువుతున్నాను. తండ్రి పంపే డబ్బు చాలక మళ్ళీ అప్పులు చేస్తుంటాడు.

'' నా ఫ్రెండుకి సీరియస్‌గా ఉంది. అర్జంటుగా మందులు కొనాలి. వెయ్యి రూపాయలిస్తే గానీ ఆపరేషను జరగదు. అందరం తలా కొంచెం సాయం చేస్తున్నాం. కానీ సరిపోదు. వెయ్యి రూపాయలిస్తే ఒక నిండు ప్రాణం నిలబడ్తుందక్కా!'' ఊర్కెనే అడగడం లేదక్కా! అప్పుగానే అడుగుతున్నాను.''

తమ్ముడి మాటలకి జాలితో కరిగిపోయింది లత. పెళ్ళిరోజు చీరకోసం దాచుకున్న వెయ్యి రూపాయలూ బీరువా లోంచి తీసి ఇచ్చింది. వారం రోజుల తర్వాత శ్రీనివాస్ అరెస్టయి జైల్లో ఉన్నాడని తెల్సి భర్తతో పరుగున వెళ్ళింది.

''నా తమ్ముణ్ణి దేనికోసం జైల్లో పెట్టారు? చెప్పండి? వాడేం తప్పు చేశాడని?'' రోదిస్తూ అడిగింది లత.

''పట్టపగలు, పబ్లిక్ పార్క్‌లో, పరాయి ఆడదానితో ప్రేమ కలాపాలు సాగిస్తుంటే ఊర్కుంటారా? ఆమె భర్త వచ్చి కంప్లయింటిచ్చాడు. తీసికొచ్చి బొక్కలో తోసినం. కిళ్ళీ నములుతూ చెప్పాడు కానిస్టేబుల్.


భర్త నడికి తమ్ముణ్ణి విడిపించి, హాస్టల్‌లో దిగబెట్టి వచ్చారు. తమ్ముడి గురించి ఆరాలు తీసింది లత. విషయాలన్నీ ఒక్కొక్కటి తెలుసుకుని నిర్ఘాంత పోయింది లత.

''శ్రీనివాస్ ఒక పెళ్ళయిన స్త్రీతో సంబంధం పెట్టుకున్నాడు. ఆమె వీడి కన్నా పెద్ద. ఆమె వీడ్ని ప్రేమిస్తున్నట్లు నటిస్తూ వీడి డబ్బులన్నీ కాజేస్తోంది. ఆ రోజు అక్కతో అబద్ధమాడి తీసికెళ్ళిన వెయ్యి రూపాయలూ ఆమెకి పుట్టిన రోజు చీర కొనిచ్చి, జైలు పాలయినాడు శ్రీనివాస్. భర్త శేఖర్‌ని తమ్ముడికి హిత బోధ చేయమని వేడుకుంది. తమ్ముడి మొండి తనం గ్రహించి లాభం లేదని, అర్చనని కల్సుకుంది.

అర్చనతో మాట్లాడింది లత!

''చూడండి అర్చనగారూ! మా తమ్ముడు చదువుకునే కుర్రవాడు. వృద్ధిలోకి రావల్సిన వాడు. నీకన్నా చిన్నవాడు. పెళ్ళికాకుండానే వాడిలా చెడు తిరుగుళ్ళు తిరిగితే వాడి భవిష్యత్తు ఏం కావాలి? వాడ్ని వదిలి పెట్టండి! మీకిది ధర్మం కాదు. వాడి గురించి తెలిస్తే నాన్నకి గుండె పోటు వస్తుంది. దయచేసి వాడ్ని మీ ఇంటికి రానివ్వకుండా పంపెయ్యండి. మీ కాళ్ళు పట్టుకుంటాను. మా తమ్ముణ్ణి రక్షించండి'' ఏడుస్తూ అర్థించింది లత.

అర్చన విలాసంగా నవ్వింది.




''నీ తమ్ముడిని నీ చెప్పు చేతలలో పెట్టుకోవడం నీ బాధ్యత. వాడు నా ఇంటి చుట్టూ కుక్కలా తిరిగి, కాపలా కాసి, బానిసలా పడుంటే, ఆ తప్పు నాది కాదు. నా అందానిది. నా యవ్వనానిది. వయసులో ఉన్నప్పుడే జీవితాన్ని అనుభవించాలి. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. నీ దారిన నీవు వెళ్ళు. నా దారికి అడ్డురాకు''

లత కోపంతో వణికి పోయింది.

''ఛీ! నువ్వూ ఒక మనిషివేనా? నీదీ ఒక జన్మేనా? నీతో మాట్లాడ్డం నాదే బుద్ధి తక్కువ. ఛీ!'' అంటూ అక్కణ్ణించి లేచి ఇంటికి వచ్చేసింది.

భర్త శేఖర్ రాగానే అన్నీ చెప్పింది.

''అనవసరంగా అక్కడికి ఎందుకు వెళ్ళావు? అదీ నాతో చెప్పకుండా! నాకు తెలిస్తే నేను పంపేవాడ్ని కాను.'' అనునయంగా భార్య తల నిమిరాడు.

నేను చేసింది తప్పు అంటారా?

''తప్పు అననుగానీ, అనవసరమంటాను. నీ తమ్ముడి బాధ్యత నీది కాదు. నీ తల్లిదండ్రులది. అతన్ని హాస్టల్లో పడెయ్యగానే చేతులు దులిపేసుకున్నారు. ఏనాడైనా వచ్చి అతని మంచీ-చెడ్డలు విచారించారా? డిగ్రీ చదువు మూడేళ్ళయిత, ఆరేళ్ళ నుంచీ చదివిస్తు న్నారు. చేతినిండా డబ్బు. పాడు స్నేహాలు అలవాటై, జైలు పాలయ్యాడంటే ఆ తప్పు మీ తమ్ముడిది కాదు. మీ తల్లిదండ్రులది. ఈ విషయం వెంటనే మీనాన్నకి తెలియజెయ్యి. ఆ తర్వాతి సంగతి వాళ్ళు చూసుకుంటారు. తనకి మాలిన ధర్మం మంచిది కాదు.''

లత ఆలోచిస్తూ ఆ రాత్రి నిద్రపోలేదు.

శ్రీనివాస్ మర్నాడు సుడిగాలిలా వచ్చాడు. అక్కమీద నిప్పులు తొక్కిన కోతిలా ఎగిరాడు.

''నా అర్చనను ఎందుకు అవమానించావు?'' లత మౌనం వహించింది.

''నా ప్రేయసిని, హృదయరాణిని తిడ్తావా?''

''పెళ్ళయిన స్త్రీతో నీకు ప్రేమ

ఏమిత్రా?''

''అర్చన నన్ను గాఢంగా ప్రేమిస్తోంది. నాకోసం ఏదైనా చేస్తుంది. నా కోసం భర్తని వదలి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ డిగ్రీ పూర్తికాగానే జాబ్ రాగానే అర్చనని పెళ్ళి చేసుకొంటాను. పువ్వుల్లో పెట్టుకుని చూస్తాను. అప్పటి దాకా మళ్ళీ అర్చన జోలికి గానీ, నా జోలికి గానీ వచ్చారో మర్యాదదక్కదు! జాగ్రత్త!''

అనేసి వెళ్ళిపోయాడు.

అక్కడే ఉన్న భర్తతో

''వీడి గురించి నాన్నతో చెప్పాల్సిందే ? ఇప్పటిదాకా వ్యవహారం ఇంత దాక వచ్చిందని తెలీదు. వీడు చేస్తున్నది తప్పు అని కూడా వీడికి తెలీడం లేదు. వీడి భవిష్యత్తు తల్చుకుంటే భయమేస్తోంది. ఈరోజు దాని కోసం వెయ్యి రూపాయల కోసం నాతో అబద్ధమాడిన వాడు, రేపు దొంగతనం మాత్రం చేయడని గ్యారంటీ ఏది?'' ఆవేదనగా అంది.

శేఖర్ నవ్వాడు వేదాంతిలా!

''నీవు ఏం చేయగలవు? ఏం చేస్తావు? నీ మాటలు వాళ్ళు వింటారా? నీ పిచ్చిగానీ, అనవసరమైన విషయాల్లో తల దూర్చి నీ టైం వృధా చేయకు. నీవిలా బాధపడ్తూ కూచుంటే నాకెలా ఉంటుందో చెప్పు? కాలమే వారిని మారుస్తుంది''.

వారం తర్వాత తెల్సింది.

శ్రీనివాస్ హాస్టల్ మెట్లు దిగి కాలు జారి పడ్డాడనీ, ప్రాక్చరయిందనీ, హాస్పిటల్‌లో చేర్చారనీ, తల్లి, తండ్రీ, చెల్లికి టెలిగ్రాం ఇచ్చారు. అందరూ ఏడుస్తూ వచ్చేశారు.

అర్చన ఒకరోజు హాస్పిటల్‌కి వచ్చింది. ఫ్రూట్స్-స్వీట్స్ తెచ్చింది. ఆ సమయంలో అతని వద్ద ఎవరూ లేరు. ఆమెని చూసి కన్నీళ్ళు పెట్టుకున్నాడు శ్రీనివాస్. కాలి నొప్పి కూడా మర్చిపోయాడు.

''నేనంటే ఇంకా నీకు ప్రేమ తగ్గలేదా?'' ఆమె చేతులు పట్టుకున్నాడు.

''ఛ! ఛ! ఆడపిల్లలా ఆ కన్నీళ్ళేమిటి'' శ్రీనివాస్ చెంపలమీద చుంబించిం కొంగుతో తుడిచి.

అతని మెడలో మెరుస్తున్న బంగారు గొలుస ఆమెని ఆకర్షించింది.

''ఈ గొలుసు ఎక్కడిది?'' యధాలాపంగ అడిగింది.

''నాదే! అమ్మ తెచ్చి మెడలో వేసింది పులిగోరుతగిల్తే రోగాలు త్వరగా నయమవ తాయట కదా.'' అమాయకంగా అన్నాడ శ్రీనివాస్.

''అలాగా! చాలా బాగుంది! ఒక్కసారి మ కంసాలికి చూపిస్తాను. ఇదే మోడల్ నే చేయించుకుంటాను.'' గోముగా అడిగిందం అతని ఛాతీమీద తలవాల్చి.

శ్రీనివాస్‌కి ప్రేమ మైకంలో ఆ గొలుసు తీ ఆమె మెడలో వేశాడు. సంతృప్తిగా వచ్చిన ప పూర్తయిన ఆమె అక్కణ్ణించి చల్లి జారుకుంది.

టిఫిన్ క్యారియర్ పట్టుకుని వచ్చిన అక్క గర్వంగా చెప్పాడు శ్రీనివాస్.

''అక్కా! అర్చనకి నామీద ఎంత ప్రేమో తెల్సా? నా కాలు నయం కాగానే, నా డి లేకపోయినా, నాకు జాబ్ రాక పోయినా న పెళ్ళాడ్తానంది. నన్ను ఎంత గాఢం

ప్రేమిస్తోందో నా ప్రేమ దేవత.'' తన్మయంగా అన్నాడు.

లత అతన్ని చూసి నిట్టూర్చింది. తమ్ముడి పరిస్థితికి జాలి పడింది. అయినా ప్రేమతో 3 నెలలూ సేవలు చేసింది. డిశ్చార్జి చేసి ఇంటికి వచ్చారు. రమకి పెళ్ళి సంబంధాల వేటలో పడ్డారు తల్లిదండ్రులు.

''తమ్ముడిని కూచోబెట్టుకుని హితబోధ చేసింది. అతను విన్నా వినకపోయినా చెప్పడం తన ధర్మం. వినకపోతే వాడి ఖర్మం'' అనుకుంది.

''శీనూ! ఇన్నాళ్ళూ, ఇన్నేళ్ళూ బాధ్యతా రహితంగా తిరిగావు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకో. మన ఊరెళ్ళు. నాన్న పొలాలు చూసుకో. నాన్న చేసిన అప్పులన్నీ తీర్చుకోవడం కోసం, ఎంత చిన్న ఉద్యోగమైనా సరే చేరిపో. రమ పెళ్ళి బాధ్యత నీదేనన్న సంగతి గుర్తుంచుకో.''

శ్రీనివాస్ నవ్వాడు.

''రమ పెళ్ళిదాకా నేనెందుకు ఆగాలి? నాకిపుడు పాతికేళ్ళు. మైనారిటీ తీరినవాడ్ని. పొలాలు నాన్న స్వంతంగాదు. అందులో నాకూ వాటా ఉంది. నా వాటా నాకు రాసిచ్చెయ్య మంటాను. నా అర్చనతో కలిసి స్వర్గ సుఖాలు అనుభవిస్తాను''

లత తెల్లబోయింది.

''ఏమిట్రా ఇది? కాలు విరిగినా నీకు బుద్ధి రాలేదా? అర్చన నీ బంగారు గొలుసు మింగినా నీకు తెలివి లేదా? ఆస్తినంతా కాజేసి, నీతో అవసరం తీరాక, నిన్ను గెంటి వేస్తుందన్న నిజం నీకింకా బుర్రకి ఎక్కడం లేదా?'' అంది.

## మంచిపని

''ఏదైనా ఓ మంచిపని చేసి ప్రజాదరణ పొందాలనుందోయ్, ఎలా?'' అడిగాడు రచయిత మిత్రుణ్ణి.

''సింపుల్. ఇకనుంచి రచనలు చెయ్యడం మానేస్తున్నానని ఓ పత్రికా ప్రకటన ఇచ్చేయ్. చాలు.''

- క్రాంతిమిత్ర
(విశాఖపట్నం)

శ్రీనివాస్ ఆ రాత్రే అర్చన ఇంటికి మకాం మార్చాడు. తండ్రికి టెలిగ్రాం ఇచ్చి పిలిపించింది. తల్లీ తండ్రీ వెళ్ళి బ్రతిమాలినా రానని, అవమానించి పంపేసాడు. ఏడుస్తూ ఇల్లు చేరిన సవితి తల్లి తన ఉక్రోషమంతా లత మీద వెళ్ళ గక్కింది.

''అసలు దీనికంతటికీ కారణం నీవు. నా కొడుక్కి చెడుబుద్ధులు నేర్పి, వాడు పెడ మార్గాన పోతుంటే చూసి సంతోషిస్తున్నావు. నా ఉసురే నీకు తగుల్తుంది.''

అన్యాయంగా తన మీద అభాండాలు వేస్తున్న సవితి తల్లిని చూసి నోరు విప్పలేదు లత.

ఆ రాత్రి లతకీ, శేఖర్‌కీ ఘర్షణ జరిగింది.

''లతా! నీ పుట్టినింటి వాళ్ళు ఇంక ఈ గడప తొక్కడానికి లేదు. మంచితనానికి కూడా ఒక హద్దు ఉండాలి. నా ఇంటికి వచ్చి, నా భార్యని కించపరుస్తారా? చాకిరీ అంతా చేయించుకుని మాటలంటారా? అసలు వీళ్ళు మనుషులా?

రాక్షసులా? వాళ్ళు అన్ని తప్పులు చేసినా ఇంకా వారిని నీవు సమర్ధిస్తున్నావంటే అది నీ తెలివి తక్కువ. నీకు నేను కావాలో నీ పుట్టినింటివారు కావాలో తేల్చుకో! ఛీ!ఛీ! ఇది ఇల్లు కాదు. పశువుల సంత!'' అన్నాడు శేఖర్.

లత కోపంగా అంది.

''నీ వాళ్ళూ నావాళ్ళూ అని నేను ఎప్పుడైనా అన్నానా? మీ చెల్లి పెళ్ళి కోసం పురుళ్ళ కోసం, పండుగల కోసం, మీరు వేల వేల రూపాయలు ఖర్చు పెట్టినా నేను పల్లెత్తు మాట అన్నానా? మా నాన్న సాయంతోనే గదా మీరు చదువుకున్నారు. కట్నం తీసికొనే పెళ్ళాడారు. చెల్లెల్ని మన వద్ద చదివిస్తానంటే మీరే గదా ఒప్పుకున్నారు. తమ్ముడు పాడయిపోతూ ఉంటే ఏం పట్టనట్లు చూస్తూ కూచోవడం నా వలన కాదు.''

''ఏమిటి లతా! నీ మూర్ఖత్వం! పుట్టినింటి వారి గౌరవ మర్యాదల్ని ఆడపడుచుగా ఏనాడూ పొందలేదు. అలాంటప్పుడు వార్ని గురించి ఆలోచించడం ఎంత ఫూలిష్? మన పెళ్ళయి ఐదేళ్ళయింది. నీవు డిగ్రీ, పిజి పూర్తి చేశావు. పిల్లల్ని కనకూడదని ఫ్యామిలీ ప్లానింగ్ చేశాము. మా చెల్లి పెళ్ళికి చేసిన అప్పులు తీరిపోయాయి. మనం ప్రశాంతంగా మన గురించి మనం ఆలోచించాల్సిన ఈ సమయంలో లేనిపోని సమస్యల్ని తలకెక్కించుకుంటున్నావు. పోనీ నీ సేవలకి గుర్తింపు లభిస్తోందా అంటే అదీ లేదు.

మీ చెల్లెలు ప్రేమకథని మీ పిన్ని ప్రోత్సహిస్తోంది. మీ తమ్ముడు ఫెయిలయినా మీ నాన్న మళ్ళీ చదివిస్తున్నాడు. నీవు మాత్రం వీళ్ళిద్దరూ నీ మాట వినక పోయినా వారి సమస్యలలో తల దూరుస్తున్నావు. పరిష్కా[ర]ం నీ చేతిలో లేదు. కాలమే వారికి తగిన బు[ద్ధి] చెప్తుంది. నీవు మన ఇల్లు స్వర్గసీమ[గా] మార్చు. మనకి పుట్టబోయే పిల్లల గురి[ంచి] ఆలోచించు నా మాట విను.''


అనునయంగా నచ్చజెప్పడానికి ప్రయత్ని[ం]చాడు శేఖర్.

లత ఒప్పుకోలేదు.

''మనం సుఖంగా ఉంటే చాలనీ, స్వార్థం[గా] ఆలోచిస్తూ, ప్రక్కవారి గురించి మ[ర]పోవాలి. వాళ్ళు రక్త సంబంధీకులైనా కష్టాల[లో] ఉంటే కనికరం చూపరాదు. అందుకే వ[ ] మధ్యతరగతి జీవితాలు ఇలా ఉన్నాయి. నే[ను] పిన్ని మాటలకి బాధపడ్డం లేద[ు]. ప్రేమించడం తెల్సిన వారికే క్షమించడ[ం] చాతనవుతుంది. ప్రేమ పంచుకోవాలంటే [ ] వారు, పరాయివారు అని భేదం చూ[పు] కూడదు. మీది విశాల హృదయ[ం] అనుకున్నాను గానీ, ఇంత సంకుచి[త] మనస్తత్వం అనుకోలేదు.''

ఆ మాటకి శేఖర్‌కి బాగా కోపం వచ్చింది.

''లతా! ఇన్నేళ్ళ కాపురంలో నన్ను నీ[వు] అర్థం చేసుకుంది ఇంతేనా? నీవు నా భార్య[గా] నా సుఖ సంతోషాల కోసం పరితపిసు[్తూ] గృహాన్ని స్వర్గసీమలా మార్చావని అదృష్టానికి నేనే పొంగిపోయాను. కానీ ఇప్[పుడు] నీవు లేని పోని సమస్యలు ఇంట్లో ప్రవేశపెడు[తూ] ఎదురు నన్నే నిందిస్తున్నావు. నేను నీ ప్రక్క[న] ఉంటే నా మాట నీ చెవికి ఎక్కదు. నే[ను] దూరంగా వెళ్తేగానీ నా విలువ నీకు తెల్సిరాద[ు]. నేనే రేపే ట్రాన్స్ఫర్ కి అప్లై చేస్తున్నా[ను]. బ్యాంక్‌లో నీ క్కావలసినంత క్యాష్ ఉంది. [ ]




ఇల్లు మా నాన్న కట్టించింది. నీవే ఉండు. మీ నాన్న ఇచ్చిన కట్నం డబ్బు కూడా బ్యాంకులో ఉంచాను. నీకు నీ భర్తే ముఖ్యమని ఎపుడు భావిస్తావో అపుడే నా దగ్గిరికి రా! అప్పటి దాకా గుడ్‌బై'' అన్నాడు. లత కూడా బింకం, పంతం వదలలేదు.

★ ★ ★

ఆర్నెల్లు గడిచాయి. శేఖర్ వైజాగ్‌లో, లత హైదరాబాదులో ఉంటున్నారు. భర్తమీది కోపంతో లత ఉద్యోగంలో చేరింది. తల్లీ, తండ్రీ వచ్చి ఆమె నీడన చేరారు. కారణం అప్పుల వాళ్ళు ఇల్లు వేలం వేసారు. రమకీ, రమేష్‌కీ బెడిసి కొట్టింది. రమకి బుద్ధి వచ్చింది. శ్రీనివాస్‌ని అర్చన అవసరం తీర్చుకుని అసహ్యించుకుంది. పాతిక వేలు లంచమిచ్చి తమ్ముడికి ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వేయించింది లత.

రమ పెళ్ళిదే పెద్ద సమస్యగా మారింది. చదువు లేదు. నాట్యం, సంగీతం సంగతి దేవుడెరుగు వంట రాదు. ఎపుడూ బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, టి.వీలు, సిన్మాలు చూస్తూ కాలక్షేపం చేస్తుంది. ఏ సంబంధమూ కల్సి రావడం లేదు. లతకి టీచర్ నుంచి లెక్చరర్‌గా ప్రమోషన్ వచ్చింది. ట్యూషన్ క్లాసులు కూడా తీసుకుంటోంది. రమ పెళ్ళి బాధ్యత తీరిపోతే గానీ నిశ్చింత దొరకదు. శ్రీనివాస్ కొంచెం మారాడు. భర్త వచ్చి తనని పిల్చి తీసికెళ్తే వెళ్ళడానికి సిద్ధంగా ఉంది లత. కానీ అతని కోపం తగ్గలేదు.

లత నీరు లేక వాడిపోయిన పుష్పలతలా చిక్కి పోయింది. భర్తకి దూరంగా, ప్రేమరాహిత్యంతో ఆమె హృదయం శూన్య మందిరంలా మిగిలి పోయింది. ''సవితి తల్లీ, తండ్రీ చూపే శుష్క ప్రేమలు, మిధ్యానురాగాలు ఆమెకి అర్థం కావడం లేదింకా! తన వారే లేకపోతే ఒంటరిగా ఏకాకిలా మిగిలేదాన్ని కదా'' అనుకుంటుంది.

ఆమె త్యాగ బుద్ధినీ, విశాల హృదయాన్నీ, ప్రేమనీ, మమతల్ని పంచి ఇచ్చే మంచి మనసునీ, ఆమె ఇంట్లో వాళ్ళు, స్వార్ధంతో స్వప్రయోజనాల కోసమే ఉపయోగిస్తున్నారనీ ఆమె ప్రేమ ధనాన్ని వృధాగా వెదజల్లు తున్నదనీ, ఆమె అపాత్రదానం చేస్తున్నదనీ, అనుదినమూ తల్చుకుని బాధపడ్తుంటాడు శేఖర్.

కాలమే వారి సమస్యకి పరిష్కారం తెలపాలి!

★ ★ ★

రమకి హఠాత్తుగా పెళ్ళి కుదిరింది. కానీ వాళ్ళు లక్ష రూపాయల కట్నం అడిగారు. అంత డబ్బు ఎక్కణ్ణించి తేవాలి? లత తల్లీ, తండ్రీ ఆమె చేతులు పట్టుకుని బ్రతిమాలారు. రమ అయితే అక్క కాళ్ళు పట్టుకుని ఏడ్చేసింది. లత కరిగిపోయింది. ఎల్.ఐ.సిలో లోనుకి అప్లై చేసింది. భర్త సంతకం కావల్సి వచ్చింది. అతను మౌనంగా అంగీకరించాడు.

రమ పెళ్ళి నిర్విఘ్నంగా జరిగింది. శేఖర్ రాలేదు. లతని వచ్చిన బంధువులంతా అందలం ఎక్కించారు.

''లత అందరాడపిల్లల్లాంటిది కాదు! ఆణిముత్యం లాంటిది. అందరు ఆడపిల్లలు పెళ్ళి కాగానే నా భర్త, నా పిల్లలూ అని స్వార్ధం పెంచుకుంటారు. పుట్టింటి వారు ఎంత దోచిఇచ్చినా చాలదంటారు. చీటికి మాటికి అలిగే భర్తని సమర్ధిస్తారు. కానీ లత అలా కాదు. భర్తని కూడా ఎదిరించి, తన వ్యక్తిత్వం నిలుపుకొంది. తమ్ముడికి ఉద్యోగం వేయించింది. చెల్లికి పెళ్ళి చేయించింది. ఆపదలో ఉన్న తల్లిదండ్రులకి అండగా నిలిచింది. లతని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆదర్శప్రాయంగా జీవించాలి.'' అన్నారు.

పెళ్ళికోసం అనుకున్నదాని కన్నా ఎక్కువే ఖర్చులు అయినాయి. ఆషాడ పట్టీ మీద, అల్లుడుగారు స్కూటర్ అడిగారు. లతకి గుండెల్లో రాయిపడింది. తండ్రి అల్లుడికి పరిస్థితి వివరించి సర్ది చెప్తాడనుకుంది. కానీ సిగ్గులేకుండా పిన్ని లతని అడిగింది. లత గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది.

లక్ష రూపాయల కట్నం తీసుకుని, ఇంకా స్కూటర్ అడగడం అన్యాయం కాదా? నాన్నా! నీవు ఉన్న పరిస్థితి వివరించు. వాళ్ళు అర్ధం చేసుకుంటారనే నా నమ్మకం.'' అంది మెల్లగా తండ్రి ముఖం త్రిప్పుకున్నాడు.

శ్రీనివాస్ నడిగింది తల్లి! శ్రీనివాస్ సరేనన్నాడు.

ఆశ్చర్యపోయింది లత!

''అంత డబ్బు నీకు ఎక్కణ్ణించి వస్తోందిరా?'' అడిగింది శ్రీనివాస్ నవ్వాడు.

'' ఈ రోజుల్లో డబ్బులు సంపాదించాలంటే సవాలక్ష మార్గాలున్నాయి. నీవు లంచం ఇచ్చి ఎప్పుడైతే ఉద్యోగం వేయించావో అప్పుడే నేను లంచాలు తినడం నేర్చుకున్నాను.''

''లంచం తినడం తప్పుకాదా? పట్టుబడి జైల్లో పెడ్తే?''

'' ఆ భయం లేదక్కా? ఎందుకంటే పోలీసు వాళ్ళూ లంచాలు పుచ్చుకుంటారు కాబట్టి లంచం తీసుకున్నందుకు నన్ను తిడ్తున్నావు మరి కట్నం మాత్రం లంచం కాదా? ఈ రోజుల్లో కేవలం డబ్బు దండిగా ఉంటే

గౌరవిస్తున్నారు. అక్కా! నీవింకా పాత కాలం దానివి. కేవలం చిన్న మాట పట్టింపుకోసం బావగారితో విరోధం తెచ్చుకున్నావు. అర్చన లాంటి వాళ్ళు ఉంటున్న ఈ సమాజంలో నీలాంటి వాళ్ళు చాలా అరుదు. నీలాగ మడి కట్టుకుని కూచోడం నా వలన కాదు.''

ఇంటిల్లపాదీ ఆరోజు నుంచీ శ్రీనివాస్‌ని నెత్తిన పెట్టుకుని పూజించడం మొదలు పెట్టారు.

లత మనసు కల్లోలిత సాగరమే అయింది.

లక్ష రూపాయల కట్నం కోసం తాను ఎన్ని అవస్థలు పడింది? ఆ విషయం ఇపుడందరూ మర్చిపోయారు. స్కూటర్ కొనిచ్చిన తమ్ముడు గొప్పవాడైనాడు. స్త్రీగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకన్నా, అందరూ చివరకు పురుషుడికే పట్టం కడతారా? వంశోద్ధారకుడనీ, వంశ గౌరవం నిలిపాడనీ తమ్ముడికి పొగడ్తలు. పెళ్ళి చేసుకుని, ఇల్లు చూసుకుని, చల్లగ కాలం గడిపే దాన్ని ఈ ఊబిలో ఎలా ఇరుక్కుపోయాను? విధవరాలైన కూతుర్ని చూస్తూ కంట తడి పెడ్తారు కన్న వాళ్ళు. కానీ భర్తతో విభేదించి ఒక్కతే జీవిస్తుంటే హర్షించరు. రమ అత్తవారి గురించి, అల్లుడి అంతస్తు గురించి ఎంత చెప్పినా వారికి తనివి తీరదు. తన భర్త గురించి తల్చుకోవడానికి కూడా ఇష్టపడరు.

నేను తప్పు చేసానా? అన్న భావన మొట్టమొదటి సారిగా ఆమె మదిలో మెదిలింది. శేఖర్ తనని ఎంత ప్రేమించాడు? ఎంత అర్థించాడు? జరగబోయే పరిణామా లన్నీ ఎలా ఊహించాడు? తన ప్రేమ తెల్సి రావాలనే తనకి దూరమైనాడు! అతని మనసులో తనకి ఇంకా స్థానం ఉందా? లేక వియోగ బాధ భరించలేక, అవమానాన్ని సహించలేక రెండో పెళ్ళి చేసుకున్నాడా? ఆ ఆలోచన రాగానే పెనుగాలి వస్తే ఊగిపోయే లతలాగ వణికి పోయింది.

''నో! నో! అలా జరగడానికి వీల్లేదు! నో'' గట్టిగా అరిచింది భయంతో. ఈ ఇంట్లో అందరికీ అన్నీ ఉన్నాయి. తనే సర్వం నష్టపోయింది. జీవితంలో తిరిగిరాని, రాలేని, వసంత కాలాన్ని పోగొట్టుకుంది. నిండు యవ్వనాన్ని, పండు వెన్నెల లాంటి జీవితాన్ని అప్పుల పాలు చేసింది. తన ప్రేమని, తన భర్తనీ, త్యాగం చేసి, తల్లినీ, చెల్లినీ ఉద్ధరిస్తే చివరికి తనకి మిగిలిందేమిటి? బాధ తీవ్రతరమై అప్పటి దాకా గడ్డకట్టిన కన్నీళ్ళు కరిగి ప్రవహించసాగాయి.

మర్నాడు భర్త దగ్గరికి బయల్దేరింది లత.

గదిలోకి అడుగు పెడ్తుంటే కాళ్ళు గజగజ వణికాయి.

''లతా! నువ్వా! ఇన్నాళ్ళకి దయ కలిగిందా దేవిగారికి?''

''నన్ను క్షమించండి!'' లతలా అతన్ని పెనవేసుకుంది. ★

## చిల్లర

బస్సులో కూర్చొన్న సుబ్బారావు ప్రక్క ప్రయాణీకుణ్ని అడిగాడు ''ఏమిటి బస్సులో అంతా ముష్టివాళ్ళే ఎక్కారు?''

''కండక్టరు చిల్లరవున్న వాళ్ళనే బస్సు ఎక్కమన్నాడు మరి?''

- పి.రాధిక
(హంపసాగర)